నేడు ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లు

మెదక్, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : మెదక్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలిన సీట్లు, కోర్సులకు తక్షణ అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ఒరిజినల్ ధ్రువ పత్రాలతో సంప్రదించాలని సూచించారు.

రూ.87 వేలకు లడ్డూ వేలం

నర్సాపూర్, సెప్టెంబర్ 19: నర్సాపూర్‌లోని దుర్గమ్మ గుడిలో భవానీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూ వేలం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు జ్ఞానేశ్వర్ లడ్డూను రూ.87 వేలకు కైవసం చేసుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 19: మండలంలోని గజగట్లపల్లికి చెందిన పురుషోత్తం అనారోగ్యం బారిన పడి దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా గురువారం రూ.60వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు శేఖర్, రాఘవులు, మధుసూదన్ అందజేశారు. నర్సాగౌడ్, వెంకటయ్య ఉన్నారు.

లక్కీడిప్‌లో విజేతలకు బహుమతులు అందజేత

మెదక్ అర్బన్, సెప్టెంబర్19: మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీడిప్ స్కీమ్‌లో గెలుపొందిన మహిళా ప్రయాణికులకు గురువారం బహుమతులు అందజేశారు. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి, లక్కీడిప్‌లో విజేతలైన మొదటి ముగ్గురు మహిళలకు బహుమతులను మెదక్ డీఎం సురేఖ అందజేశారు.

ఉపాధి పనులపై గ్రామసభ

వెల్దుర్తి, సెప్టెంబర్ 19: మాసాయిపేటలో పంచాయతీ ప్రత్యేక అధికారి జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభను గురువారం నిర్వహించారు. డీఆర్‌పీ నర్సింలు, ఏపీవో రాజులు ఉపాధి పథకంలో చేసిన పనులు వాటి వివరాలను సభలో చదివి వినిపించారు. చేయాల్సిన పనుల వివరాలు వివరించారు.

మహాలక్ష్మి స్కీం లెటర్లు పంపిణీ

చిలిపిచెడ్, సెప్టెంబర్ 19: ప్రభుత్వం అందజేసే మహాలక్ష్మి స్కీం సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ముసాద్దిక్ సూచించారు. గురువారం చిలిపిచెడ్‌లో మహిళలకు మంజూరైన లెటర్లను గ్రామ కార్యదర్శి కృష్ణ, రేషన్ డీలర్ అంతాగౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BILQEES SULTHANA W/o. Mohammed Jahangeer, R/o. H.No. 6-5-73, Nalsab Gadda, Sangareddy, T.S. my name is recorded in my husband Passport as BILQHIS BEGUM and my name in Aadhar Card as BILQEES SULTHANA, Both names as BILQEES SULTHANA @ BILQHIS BEGUM and BILQEES SULTHANA belongs to one and the same person only.

CHANGE OF NAME

★I, PRADEEP KUMAR KALIVEMULA, S/o. Guruvaiah Kalivemula, R/o. H.No. 2-73, Ismailkhanpet (V), Sangareddy (M), Sangareddy Dist., T.G-502 296. In My Passport My Name is KALUVAMULA PRADEEP KUMAR, S/o. Kaluvamula Guruvaiah and My Mother Name is KALUVAMULA SUGUNA and My Aadhar Card in My Name is PRADEEP KUMAR KALIVEMULA, S/o. Guruvaiah Kali Vemula and My Mother Name is SUGUNA KALIVEMULA. Both Names are one and the same person that are My Name and My Father & Mother Names only. Consider My Name as per My Aadhar Card only.
NT-334028

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డెంగీ డేంజర్ బెల్స్

- జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న డెంగీ కేసులు
- సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు కిటకిట
- అందుబాటులో లేని ప్లేట్‌లెట్స్ సెపరేటర్ యంత్రం
- ప్రైవేటులో ర్యాపిడ్ టెస్ట్‌తో నిర్ధారిస్తున్న వైనం
- రూ.లక్షల్లో డబ్బులు వసూళ్లు

మెదక్, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ): జిల్లాలో డెంగీ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జిల్లా అంతటా రెండు నెలలుగా సీజనల్ వ్యాధులతో జనం బెంబేలెత్తుతున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడంతోనే కేసులు పెరుగుతున్నాయి. వైద్యశాఖ అధికారుల లెక్కల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ 17 వరకు తొమ్మిది నెలల్లో 12,838 శాంపిల్స్ సేకరించి, పరీక్షించారు. 28 మందికి డెంగీ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. జూలై, ఆగస్టులో వర్షాలు కురవడంతో పల్లెలు, పట్టణాలు చిత్తడిగా మారాయి. పల్లెల్లో పారిశుధ్య నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంది. దీంతో పరిసరాల్లో నిల్వ ఉన్న నీటితో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో చాలా మంది జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. సాధారణ జ్వరాలకు స్థానికంగానే చికిత్స పొందుతున్నా, డెంగీ, ఇతర వైరల్ ఫీవర్‌కు దవాఖానల్లో చేరి వైద్యం కోసం భారీగా ఖర్చు చేస్తున్నారు.

కావాల్సిన సదుపాయాల కరువు

జిల్లాలో డెంగీ కేసులు పెరుగుతున్నా కావాల్సిన ప్లేట్ లెట్స్ సెపరేటర్ మిషన్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొంతమేర ప్రభుత్వ, ప్రైవేటు రక్తనిధి కేంద్రాల నుంచి తీసుకొస్తూ ప్లేట్‌లెట్స్ అవసరమైనవారికి అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మిషన్‌ను ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితి విషమించిన వారు వైద్యం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

టెస్ట్‌లతోనే వ్యాధి నిర్ధారణ

దోమ కాటుతో డెంగీ సోకుతుందనే విషయం తెలిసిందే. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో వ్యాధిబారిన పడకుండా రక్షణ పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. జూలై, ఆగస్టులో డెంగీ కేసులు భారీగా పెరిగాయి. గతేడాది కంటే ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. జిల్లాలో ఇప్పటి వరకు అధికారికంగా 28 మందికి డెంగీ వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. ఇంతకంటే పది రెట్లు ఎక్కువ మంది డెంగీ బారినపడి ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. చిన్నశంకరంపేట, రామాయంపేట, నర్సాపూర్ తదితర మండలాల్లో ఎక్కువ మందికి డెంగీ వచ్చింది. ఈ ప్రాంతాల్లో దోమల నివారణ చేపట్టకపోవడంతో కేసులు మరిన్ని పెరిగాయి. జిల్లాలో ప్లేట్‌లెట్స్ పేరుతో ప్రైవేట్ దవాఖానల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. లక్షకు పైగా ఉన్న వారి వద్ద ఎక్కువ డబ్బులు తీసుకుని ప్లేట్‌లెట్స్ ఎక్కిస్తున్నారు. ప్రైవేట్ దవాఖానల్లో అందిస్తున్న సేవలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి పెట్టడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

డెంగీ నిర్ధారణలో ఇబ్బందులు

జిల్లాలో రెండు నెలల్లో డెంగీ, సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయి. ఈ కేసుల్లో ఎక్కువగా డెంగీకు సంబంధించిన లక్షణాలు బయటపడుతున్నప్పటికీ నిర్ధారణలో ఇబ్బందులు ఏర్పడుతున్నయి. జిల్లాలో డెంగీ నిర్ధారణ పరీక్ష కేంద్రం కేవలం జిల్లా కేంద్ర దవాఖానలో మాత్రమే ఉంది. పీహెచ్‌సీల పరిధిలో లేదు. ప్రైవేటు దవాఖానల్లోనూ డెంగీ నిర్ధారించే ఎలిసా టెస్ట్‌కు సంబంధించిన పరికరాలు లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రంలో పరీక్ష కోసం ఏర్పాట్లు చేశారు. ఈ రెండు మినహాయిస్తే పరీక్షలన్నీ డెంగీ కిట్ ద్వారానే నిర్ధారిస్తున్నారు. ర్యాపిడ్ కిట్‌తో వందశాతం నిర్ధారణ కాదు. ఎలిసా టెస్ట్ ద్వారానే ఈ వ్యాధి నిర్ధారణ అవుతుంది. ప్రైవేటులో ర్యాపిడ్ కిట్ ద్వారానే నిర్ధారణ చేస్తూ వందల మందికి చికిత్స అందిస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి. తీవ్ర జ్వరం, తలనొప్పి కళ్ల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పి, రుచిని కోల్పోవడం, జలుబు, వాంతులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. తొమ్మిది నెలల కాలంలో 12,838 శాంపిల్స్ సేకరించి పరీక్షించగా 28 మందికి డెంగీ సోకినట్టు నిర్ధారణ అయ్యింది.

- డాక్టర్ శ్రీరాం, డీఎంహెచ్‌వో

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

నర్సాపూర్, సెప్టెంబర్ 19: సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం నుంచి ప్రజావాణిని మండల్లాలోని తహసీల్‌కార్యాలయాల్లో నిర్వహించనున్నట్లు తెలిపా రు. సమస్యలున్న ప్రజలు కలెక్టరేట్‌కు వెళ్లకుండా తహసీల్ కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు. ప్రజలిచ్చిన దరఖాస్తులను తహసిల్దార్‌లే పరిశీలించి, పరిష్కరిస్తారన్నారు. ధరఖాస్తుకు సంబంధించిన పరిష్కారం వారం రోజుల్లో రాత పూర్వకంగా అర్జిదారులకు తహసీల్దార్లు తెలియజేస్తారన్నారు. ఆర్డీవో కార్యాలయంలోనూ ప్రజావాణి చేపట్టనున్నట్లు తెలిపారు.

భూ సమస్యలపై దరఖాస్తులు అందించాలి

రామాయంపేట, సెప్టెంబర్ 19: మండలంలో భూ సమస్యలు, ఇతర సమస్యలు ఉంటే ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో అర్జీలు పెట్టుకోవాలని తహసీల్దార్ రజినీకుమారి తెలిపారు. రామాయంపేట తహసీల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

కార్యక్రమంలో అతిథులు, అధ్యాపక బృందం

నర్సాపూర్, సెప్టెంబర్ 19: విద్యార్థులు మెటీరియల్స్ రంగంలో వస్తున్న ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, మరిన్ని అవకాశాలు దొరుకుతాయని డీన్ యూనివర్సిటీ ఆఫ్ మాంక్టన్, కెనడా ప్రొఫెసర్ పాండు రంగ్ ఆశ్రిత్ పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో రెండు రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సాంకేతిక సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీన్ యూనివర్సిటీ ఆఫ్ మాంక్టన్, కెనడా ప్రొఫెసర్ పాండురంగ్ ఆశ్రిత్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ హెడ్ ప్రొఫెసర్ మాధవన్ స్వామినాధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ సెమీ కండక్టర్ రంగంలో వస్తున్న సాంకేతిక విస్ఫోటనం మరిన్ని ఉపాధి అవకాశాలు పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు కావాల్సిన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ హైదరాబాద్‌తో బీవీఆర్ఐటీ భాగస్వామిగా మారిందన్నారు. సెక్రటరీ ఆదిత్య విస్సం, వైస్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, హెచ్‌ఓడీ సంజీవరెడ్డి, కన్వీనర్ వాసుదేవరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

అమాయకులే లక్ష్యంగా దోపిడీ

- ఏటీఎంల వద్ద డబ్బులు కాజేస్తున్న వ్యక్తి అరెస్ట్
- 28 ఏటీఎం కార్డులు, రూ. 45 వేల నగదు స్వాధీనం

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న ఏటీఎం కార్డులు, నగదు

తూప్రాన్, సెప్టెంబర్ 19: ఏటీఎంల వద్దకు వచ్చే అమాయకులే లక్ష్యంగా, దృష్టి మరల్చి వారి ఖాతాల్లోంచి డబ్బులు కాజేస్తున్న నిందితుడిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం హర్యానా రాష్ట్రం, పలువాడ్ జిల్లా, మాలుక గ్రామానికి చెందిన షాహెద్ జేసీబీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఏటీఎంల వద్ద డబ్బులు డ్రా చేసుకోవడానికి వచ్చేవారి దృష్టి మరల్చి డబ్బులు కాజేయడాన్ని ప్రవృత్తిగా మార్చుకున్నాడు. ఈనెల 8న ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డబ్బులు డ్రా చేసుకునేందుకు తూప్రాన్ ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వచ్చాడు. తనకు డబ్బులు తీయడం రాకపోవడంతో అక్కడే మాటు వేసి ఉన్న అపరిచితుడికి ఏటీఎం కార్డు ఇచ్చి, పిన్ నెంబర్ చెప్పి డబ్బులు తీసివ్వమని కోరాడు. దీంతో నిందితుడు డబ్బులు రావడం లేదని చెప్పి బాధితుని ఏటీఎం కార్డు మార్చి వేరే ఏటీఎం కార్డు ఇచ్చి పంపాడు. తర్వాత అతని ఖాతా నుంచి రూ.9,600 డ్రా చేశాడు. ఇదే క్రమంలో ఈ నెల 11న దాతర్‌పల్లికి చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.45 వేలు డ్రా చేసుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఏటీఎంల వద్ద నిఘా పెట్టారు. గురువారం ఏటీఎంల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకొని విచారించగా తూప్రాన్‌లో రెండు ఏటీఎం కార్డులు మార్చడంతో పాటు, ఇదే క్రమంలో శామీర్‌పేట్‌లో ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.10 వేలు కాజేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. మరో నిందితుడు షకీల్ పరారీలో ఉన్నాడు. నిందితుడు షాహెద్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.45 వేల నగదు, 28 డెబిట్ కార్డులు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

- ఈ నెల 21 చివరి తేది
- రాజకీయ పార్టీ నేతలు సహకరించాలి
- ఓటరు జాబితాపై నాయకుల సమావేశం

పెద్దశంకరంపేటలో మాట్లాడుతున్న డీపీవో యాదయ్య

రామాయంపేట/వెల్దుర్తి/అల్లాదుర్గం/పెద్దశంకరంపేట్/నిజాంపేట/చిలిపిచెడ్/తూప్రాన్, సెప్టెంబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా, వార్డుల విభజనపై గురువారం ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ఆల్‌పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. వార్డుల వారీగా ఓటరు జాబితాలను పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో ఏవైనా అభ్యంతరాలుంటే స్థానిక గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పలువురు అభ్యంతరాలను తెలిపారన్నారు. నాయకులు కూడా జాబితాలు పరిశీలించి అభ్యంతరాలను తెలుపాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులుచేర్పులకు ఈ నెల 21తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో వార్డుల వారీగా పేర్లు తప్పొప్పులుగా ఉంటే లేదా ఓటర్ జాబితాలో పేర్లు నమోదు కాకపోయినా వెంటనే గ్రామ కార్యదర్శికి, బీఎల్‌వోలకు లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా తయారీపై ఆల్ పార్టీ నాయకులతో చర్చించి, వారి సలహాలు సూచనలు స్వీకరించి జాబితాను తయారు చేస్తామని అధికారులు తెలిపారు.

మున్నూరుకాపు సంగారెడ్డి జిల్లా బాధ్యుడిగా హనుమంతరావు

శివ్వంపేట, సెప్టెంబర్ 19: మున్నూరు కాపు సంఘం సంగారెడ్డి జిల్లా బాధ్యుడిగా మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు గురువారం నియామకమయ్యారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు సంగారెడ్డి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తంరావు నియామక ఉత్తర్వులు అందజేశారు.

బురదలో పడి రైతు మృతి

మృతుడు యాదగిరి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 19: రైతు పొలంలోని బురదలోపడి ఊపిరాడక మృతిచెందిన ఘటన చిన్నశంకరంపేటలో గురువారం జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. రైతు యాదగిరి(41) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉదయం పొలానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. యాదగిరి ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అంజమ్మ, కూతురు భూమిక పొలం వద్దకు వెళ్లారు. శ్రీశైలం పొలం వద్ద నుంచి యాదగిరి తన పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా ఒడ్డుపై నుంచి కాలు జారి బురదలో బోర్లా పడి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మెదక్‌లో ముస్లింల ర్యాలీ

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

నిజాంపేటలోని దర్గా వద్ద జెండావిష్కరిస్తున్న ముస్లింలు

పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవు

- గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల సేవలపై కితాబు
- జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసమూర్తి

శివ్వంపేటలో మాట్లాడుతున్న జిల్లా నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసమూర్తి

రామాయంపేట పట్టణంలోని స్వచ్ఛత హీ సేవలో ర్యాలీ

రామాయంపేట/శివ్వంపేట/నిజాంపేట/చిలిపిచెడ్, సెప్టెంబర్ 19: శివ్వంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో సెహగల్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసమూర్తి కితాబుచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాటర్ కన్జర్వేషన్, కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ ట్యాంక్ యూజర్స్ కార్యక్రమానికి డీఈఈ బుజ్జిబాబు, ఏఈ సునీతతో కలిసి హాజరయ్యారు. చిలిపిచెడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డు, వైకుంఠధామాలను పరిశుభ్రంగా ఉంచాలని, కరెంట్ సౌకర్యం కల్పించాలని డీఎల్‌పీవో సాయిబాబా సూచించారు.మండలంలోని గ్రామాల్లోని డంపింగ్ యార్డు, వైకుంఠ ధామాలు, పంచాయతీ రికార్డును పరిశీలించారు. నిజాంపేట మండలంలోని బచ్చురాజ్‌పల్లిలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీలోని గొల్పర్తి, కోమటిపల్లి గ్రామాల్లో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే జబ్బులు దరిచేరవని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. గజగట్లపల్లిలో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

గణేశ్ నిమజ్జనం విజయవంతం

- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, సెప్టెంబర్19: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఆయన గురువారం అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందన్నారు. 12 రోజులుగా జిల్లా పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కృషితోనే ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేశాన్నారు.

శిథిలావస్థలోని పాఠశాలకు మరమ్మతులు

పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాధాకిషన్

శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

రామాయంపేట, సెప్టెంబర్ 19: శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం నుంచి బాలుర హాస్టల్‌లోకి మార్చుతున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాధాకిషన్ అన్నారు. గురువారం రామాయంపేటకు విచ్చేసిన వారు శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను సందర్శించారు. అనంతరం జాతీయ రహదారి పక్కనున్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. హాస్టల్ భవనంలోని పరిసరాలను ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ ద్వారా మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. వారితో ఎంఈవో నీలకంఠం, సీఎంవో సుదర్శన్‌మూర్తి, హెచ్ఎం రమేశ్, హాస్టల్ వార్డెన్ స్వామి ఉన్నారు.

విద్యార్థులకు అందుబాటులో కంప్యూటర్ విద్య

రామాయంపేట, సెప్టెంబర్ 19: కంప్యూటర్ విద్యలో విద్యార్థులు మంచి ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, డీఈవో రాధాకిషన్ అన్నారు. గురువారం మండలం ధర్మారంలో దాతల సహకారంతో అందజేసిన పది కంప్యూటర్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థితికి తెచ్చినప్పుడే వారిలోని లక్ష్యాలు బయటకొస్తాయన్నారు. కార్యక్రమంలో సుదర్శన మూర్తి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

కొల్చారంలో రెండు దుకాణాల్లో చోరీ

మీ సేవ కేంద్రంలో చోరీ

కొల్చారం, సెప్టెంబర్ 19: కొల్చారంలోని రెండు దుకాణాల్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. బుధవారం రాత్రి కొందరు దుండగులు కొల్చారం బస్టాండ్ సమీపంలోని దుర్గాభవానీ మెడికల్ దుకాణం, మీ సేవ కేంద్రాల షట్టర్ తాళాలు పగులగొట్టారు. మీ సేవ కేంద్రంలో రూ.11 వేలు దోచుకెళ్లారు. స్థానికులు షట్టర్ల తాళాలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఆర్డీవో

పెద్దశంకరంపేట్, సెప్టెంబర్ 19: మండలంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆర్డీవో రమాదేవి గురువారం తనిఖీ చేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యలు పెండింగ్‌లో ఉంటే వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఆమెతో తహసీల్దార్ గ్రేసీబాయ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ శరణప్ప ఉన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

రేగోడ్,సెప్టెంబర్ 19: మండలంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆర్డీవో రమాదేవి తనిఖీ చేశారు. ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకునే సరికి తహసీల్దార్ బాలలక్ష్మి సమయ పాలన పాటించకపోవడంతో ఆగ్రహానికి గురయ్యారు. తహసీల్దార్ బాలలక్ష్మిపై చర్యలు చేపట్టినట్టు తెలిసింది. ఫిరోజ్, చేతక్, సిబ్బంది ఉన్నారు.

'కాస్తులో తాముంటే వేరేవాళ్లకు ఓఆర్‌సీ ఎలా ఇస్తారు'

తహసీల్దార్ లింబాద్రి, ఎస్సై మహిపాల్‌రెడ్డిలతో మాట్లాడుతున్న భూ బాధితులు

శివ్వంపేట, సెప్టెంబర్ 19: ఎన్నో ఏండ్లుగా కాస్తులో ఉండి పంటలు పండిస్తుంటే, ఇతరులకు ఎలా ఓఆర్‌సీ ఇస్తారని చిన్నగొట్టిముక్ల భూ బాధితులు తెలిపారు. గురువారం భూమి సర్వే కోసం వచ్చిన తహసీల్దార్ కమలాద్రి, ఎస్సై మహిపాల్‌రెడ్డిని సయ్యద్ అన్వర్, సయ్యద్ రసూల్, సయ్యద్ ఉస్మాన్, యాసిన్, రషీద్, ముజీబ్, మహమూద్, సలీం, జాఫర్, సాధక్, రహమాన్ అడ్డుకున్నారు. సర్వే నెంబర్ 31లో 13 ఎకరాల భూమిలో పంట పండించుకుని జీవిస్తున్నామన్నారు. ఎవరో వచ్చి ఈ భూములు కొన్నామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కోర్టులో భూమి కోసం కేసు వేశామన్నారు. తమ భూములను అక్రమంగా గుంజుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఆక్రమణలపై కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో రాధాకిషన్ తదితరులు

చేగుంట, సెప్టెంబర్ 19: క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహిస్తున్నదని డీఈవో రాధాకిషన్ అన్నారు. గురువారం చేగుంటలోని జడ్పీ హెచ్ఎస్‌లో మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు డీఈవో బహుమతులు అందజేశారు. క్రీడకారులకు బహుమతులు, పాఠశాలకు కోతుల బెడద నుంచి జాలి ఏర్పాటు చేయడంపై వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతిని అభినందించారు. 10వ తరగతిలో 10/10 సాధించే విద్యార్థులకు రూ.ఐదువేల చొప్పున నగదు ప్రోత్సహకాలు అందజేస్తామని పరంజ్యోతి తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నీరజ, వ్యాయామ ఉపాధ్యా య సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తపస్ జిల్లా కార్యదర్శి చల్లా లక్ష్మణ్, పీడీలు శారద, శంకర్, మంజులత, వెంకటేష్, పీఈటీలు శంకర్, నరేశ్, వనిత, గిరిజ, ప్రిన్సిపాల్ చంద్రకళ, సుమతి పాల్గొన్నారు.

క్రీడాపోటీలో విజేతలకు బహుమతులు అందజేత

వెల్దుర్తి, సెప్టెంబర్ 19: వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్-14, 17 బాలు ర విభాగంలో మండల స్థాయి క్రీడాపోటీలు గురువారం నిర్వహించారు. కబడ్డీ, వాలీ బాల్, ఖోఖో పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంఈవో యాదగిరి, ఎంఎన్‌వో సీతారాములు బహుమతులు అందజేశారు. క్రీడలతో మానసికంగా, శారీరకంగా దృఢమవుతా రన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయి సత్తా చాటాలన్నారు.

గెలుపొందిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు